నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 7 అక్టోబర్ 2024 13 పేజీలు

# సాదా బైనామాలకు మోక్షం..!








- కొత్త రెవెన్యూ చట్టంతో రైతుల సమస్యలకు సత్వర పరిష్కారం
- ఉమ్మడి జిల్లాలో 1.12 లక్షల దరఖాస్తులు 2లో

**సూర్య జగిత్యాల**

కొత్త రెవెన్యూ చట్టం తో రైతుల పలు సమస్యలకు సత్వరం పరిష్కారం లభించనుంది. ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టంను ప్రవేశపెట్టడానికి ఇటీవల అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో అన్ని వర్గాల తో అభిప్రాయ సేకరణ చేసింది.ఈ నేపథ్యంలో ధరణి పోర్టల్లోని వివిధ సాంకేతిక సమస్యలతో పాటు గతంలో తెల్ల కాగితాలపైన రాసుకొని భూముల కొనుగోలు చేసిన రైతుల సాదాబైనామా దరఖాస్తులకు సైతం మోక్షం కలుగనుంది.

## సూర్య కథనానికి స్పందించిన అధికారులు

- శిథిలావస్థలో ఉన్న తిర్మలాపూర్ ఉప పశు వైద్య కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు
- తాత్కాలిక భవన, సిబ్బందిని ఏర్పాటు చేస్తాం



శిథిలావస్థలో తిర్మలాపూర్ ఉప పశు వైద్య కేంద్రం



**సూర్య ఎఫెక్ట్**

**సూర్య కొడిమ్యాల**

అక్టోబర్ మూడవ (3) తేది రోజు సూర్య పత్రికలో ప్రధాన శీర్షికగా ప్రచురణ అయిన శిథిలావస్థలో తిర్మలాపూర్ ఉప పశు వైద్య కేంద్రం (మిగతా 2లో)

## లలితాదేవిగా భక్తులకు దర్శనం




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- భక్త జనసందోహంతో కిటకిటలాడుతున్న కరీంనగర్ మహాశక్తి ఆలయం 2లో



## నెరవేరిన నేతన్నల కల

- సిరిసిల్ల జిల్లాలో యార్న్ డిపో ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- నేత కార్మికులకు తీరనన్న పెట్టుబడి కష్టాలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిల చొరవతో ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న నేత కార్మికులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల ప్రాంతంలోని పవర్లూం కార్మికుల కల నెరవేరి ంది.ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న యార్న్ డిపో ఎట్టకేలకు మంజూరు అయింది.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంగా 50 కోట్ల రూపాయల వ్యయంతో యార్న్ డిపో ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నేత కార్మికుల పెట్టుబడి కష్టాలు తీరనున్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల ఆర్డర్లను ఉత్పత్తి చేసేందుకు చిన్న,మధ్య తరహా నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చేది. తమ వద్ద పెట్టుబడి లేక ముడి సరుకుపై పెట్టుబడి కోసం పెద్ద పెద్ద సేట్లను ఆశ్రయించి నష్టపోయేవారు. ముడి సరుకుపై పెట్టుబడి పెట్టిన పెద్దసైట్లే ఉత్పత్తి పై వచ్చే అధిక భాగం లాభాలను తీసుకోవడంతో పవర్లూమ్ కార్మికులు ,ఆసాముల (మిగతా 2లో)









నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



# ప్రాథమిక ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

**- రాష్ట్ర విద్యా కమిషనర్ అకునూరి మురళికి జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుల వినతి**

**సూర్య జగిత్యాల**



ప్రాథమిక పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యా బోధనలో ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాలకై రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలని జగిత్యాల జిల్లా పక్షాన రాష్ట్ర విద్యా కమిషనర్ ఆకునూరి మురళీనీ కోరారు. ఈ మేరకు స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్ టి యు రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆకునూరి మురళికి జగిత్యాల జిల్లా, గొల్లపెల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు మడప శ్రీనివాస్ తయారు చేసిన 70 పేజీల డాక్యుమెంటరీని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరి కిరణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య,.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ, సందుపట్ల రమేష్‌తో కలిసి మురళికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కరు లేదా ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు పని చేయడం వల్ల పేద పిల్లలకు గుణాత్మకమైన విద్య అందించడంలో ప్రాథమిక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇది ఉపాధ్యాయుల సమస్యగా కాకుండా మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్టు ఒక విద్యార్థి జీవితంలో ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకతగా గుర్తిస్తూ ప్రాథమిక దశలోనే సృజనాత్మకత, అవగాహన, అన్వయం, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందాలంటే ఉపాధ్యాయులకు స్వేచ్ఛ అలాగే సమస్యల తో సంబంధం లేకుండా బోధించే అనుకూల వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించాలని, బహుళ తరగతి బోధన సత్ఫలితాలను ఇవ్వదని, ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసి పర్యవేక్షణ పెంచినపుడే సానుకూల ఫలితాలు రాబట్ట వచ్చునని డాక్యుమెంటరీలో పేర్కొన్నారు. జీవిత విలువలు, చిత్రలేఖనం, పాటలు ఆటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన విద్య వంటి పంచ సూత్రాలు పాటిస్తే తప్పక ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య క్షేత్రాలు గా విరజిల్లుతాయని వివరించారు.

# మరమగ్గాల కార్మికులకు ఈ నూలు డిపో వల్ల లబ్ధి చేకూరనుంది

**- రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పులి**

**సూర్య-కథలాపూర్**



నూలు డిపో ఏర్పాటు వల్ల సుమారుగా 30 వేల మంది మరమగ్గాల కార్మికులకు లబ్ధి చేకూరనుందని ఆదివారం రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పులి హరి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో మండల పద్మశాలిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు.వేములవాడ కేంద్రంగా యారన్(నూలు) డిపోను ఏర్పాటు చేసి రూ:50 కోట్ల నిధులను కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వం కు మండల పద్మ శాలిల తరుపున కృతజ్ఞతలు చెప్పారు.వేములవాడ కేంద్రంగా యారన్ డిపోను ఏర్పాటు చేయడం వలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలలోని సుమారు 30 వేల మరమగ్గాల కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరనున్నదని, దీంతో వారిలో హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా వారికి ఉపాధి లభిస్తుందని అన్నారు. మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలును టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండేటి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి వంగరి రాజారామ్,కాంగ్రెస్ మండలం అధ్యక్షులు కాయితి నాగరాజు, చెదలు సత్యనారాయణ, వర్దినేని లింగరావు, రమేష్ యాదవ్, కట్ట శంకర్, కరపు గంగాధర్, చిలుక అశోక్ బండి నరేష్, సమళ్ళ మోహన్, వాసలా రాజు, వాసలా మహేష్, మర్రి ప్రసాద్, వాసం నరేందర్, వాసం రాజు, వాసం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- మల్యాల సిఐ నీలం రవి**

**సూర్య పెగడపల్లి**



దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మల్యాల సిఐ నీలం రవి పేర్కొన్నారు. పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాదేవి సందర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ దసరా, దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, గ్రామస్తులు స్నేహభావంతో పండుగను జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండల మాజీ ఎంపీపీ పాలేపు రాజేంద్ర ప్రసాద్ తండ్రి రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి పాలెపు బుచ్చన్న అనారోగ్యంతో ఆదివారం మరణించగా పోలాస గ్రామంలో వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దశరథ రెడ్డి, మండల, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని మైసమ్మగడ్డ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోస్కుల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాచమల్ల రాజేందర్, కోశాధికారిగా ఆలిశెట్టి శంకర్, ఉపాధ్యక్షులుగా ఇప్ప హరీశ్,సహాయ కార్యదర్శిగా కొక్కు లక్ష్మణ్,కార్యవర్గ సభ్యులుగా కట్ట రాజేం దర్, జంగిలి ధర్మేందర్,డిండిగాల శ్రీనివాస్, కాశెట్టి మధుకర్, సుంకరి రవి,సిద్దం మురళి,చీర్నెని శేఖర్, గోపు రాజేశ్ లను ఎన్నుకున్నారు. కాగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ బాధ్యులకు పలువురు కుల సభ్యులు, సన్నిహితులు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా రమేష్

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా రేగొండ రమేశ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు అక్కిన పెల్లి రాజయ్య, ఉపాధ్యక్షుడుగా అనంతుల సత్తయ్య, ప్రదాన కార్యదర్శిగా అక్కిన పెల్లి రాము, కోశాధికారిగా గుండ రమేష్, సలహాదారుగా కాసం వేణు గోపాల్ ఎన్నిక య్యారు. ఎన్నికల అధికారిగా మండల విద్యాధికారి సిరుప నాగ భూషణం, మాజి అధ్యక్షుడు పాత రమేష్ వ్యవహరించారు. సభ్యులు గుండ సురేష్, ఎలగందుల అశోక్, అక్కిన పెల్లి శ్రీనివాస్, కాసం మల్లేశం, గుండ వంశీ పాల్గొన్నారు.

## ఆర్టీసీ మహిళా ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల డిపో ఆర్టీసీ మహిళా ఉద్యోగులు బతుకమ్మ పండగ సంబరాల్లో భాగంగా కోరుట్ల బస్టాండ్‌లో ఆదివారం సాయంత్రం ప్రయాణికులతో కలిసి బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బందితో పాటు ప్రయాణికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

**సూర్య మెట్‌పల్లి**



దసరా పండగ సందర్భంగా దసరా కానుకగా పట్టణ మున్సిపల్ కార్మికులకు నితిన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. తన కొడుకు నితిన్ పేరుతో వెలసిన ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు అనేక రూపాల్లో సేవ చేస్తున్నామని గత ఐదు సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులకు పండగ కానుకలు అందజేస్తున్నమని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అంగడి పురుషోత్తం, ఒజ్జల బుచ్చిరెడ్డి,లంక గంగాధర్,మొరపు గంగాధర్, భీమనాథి సత్యం, మార్గం హనుమాన్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ కల్లుగీత కార్మికులకు మంజూరైన 10 లక్షల విలువగల 100 కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ ఛైర్మెన్,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా.చంద్ర శేఖర్ గౌడ్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా, ఎక్సైజ్ అధికారులు, గౌడ సంఘం నాయకులు బాలు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గీత కార్మికులు,గ్రామ,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ కొడుకు చంద్ర హస్ నీట్ ఆల్ ఇండియా 3400 ర్యాంక్, తెలంగాణ 42 ఉత్తమ ర్యాంకు సాధించి గాంధీ మెడికల్ కాలేజీలో ఉచిత యంబిబిఎస్ సీటు సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థి చంద్రహస్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## న్యూజిలాండ్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ప్రాంతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ సంబరాలను తిమారు న్యూజిలాండ్‌లోని దక్షిణ కాంటర్బరీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రవాస భారతీయ మహిళలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఓడరేవు నగరం క్రైస్ట్ చర్చ్‌కు నైరుతి దిశలో 157 కిలో మీటర్ల దూరంలోని దక్షిణ ద్వీపం తూర్పు పసిఫిక్ తీరంలో డునెడిన్‌కు ఈశాన్య ప్రాంతంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్యంగా తెలుగు మహిళతో జగిత్యాల జిల్లాలోని పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడి సంబరాలు నిర్వహించుకున్నట్లు గడికప్పుల శేఖర్, జమున, జలపెల్లి రంజిత్, ప్రవళిక వెల్లడించారు.

# పెద్దపల్లి జిల్లాలో వేలాది ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు

## - పరిశీలిస్తున్న అధికారులు, సెక్రటరీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో వేలాది లే అవుట్ రెగ్యుల రైజేషన్ స్కీమ్-2020 (ఎల్.ఆర్.ఎస్) దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా జరుగుతుంది. ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణలో భాగంగా కొనుక్కున్న వారందరికీ అనుమతుల కోసం ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఉద్దేశంతో గత ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించింది. దీంతో వేలాది దరఖాస్తులు అందాయి. ప్రస్తుతం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పెద్దపల్లి జిల్లాలో అంతర్గాం మండలంలో 12 గ్రామపంచాయతీల్లో 149 దరఖాస్తులు, ధర్మారంలో 19 గ్రామ పంచాయతీలలో 861 దరఖాస్తులు, ఎలిగేడులో 7 గ్రామపంచాయతీల్లో 31 దరఖాస్తులు, కమాన్ పూర్‌లో 6 గ్రామపంచాయతీల్లో 468 దరఖాస్తులు, మంథనిలో 20 గ్రామ పంచాయతీలలో 329 దరఖాస్తులు, ఓదెలలో 11 గ్రామ పంచాయతీలలో 121 దరఖాస్తులు, పాలకుర్తిలో 12 గ్రామపంచాయతీల్లో 598 దరఖాస్తులు, పెద్దపల్లిలో 25 గ్రామపంచాయతీలలో 2029 దరఖాస్తులు, రామగిరి మండలంలో 14 గ్రామ పంచాయతీలో 687 దరఖాస్తులు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 10 గ్రామపంచాయతీలో 169 దరఖాస్తులు, సుల్తానాబాద్‌లో 20 గ్రామపంచాయతీలలో 282 దరఖాస్తులతో మొత్తం పెద్దపల్లి జిల్లాలో 173 గ్రామ పంచాయతీలలో 5892 దరఖాస్తులు అందాయని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష, జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ, డీపీఓ వీర బుచ్చయ్య ప్రత్యేక పర్యవేక్షణలో మంథని డీ.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్, పెద్దపల్లి డీ.ఎల్.పి.ఓ వేణుగోపాల్‌లు ఆయా గ్రామ పంచాయితీలలో పనులను పర్యవేక్షిస్తున్నారు. పెద్దపల్లి, మంథని, రామగుండం,సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లో సుమారు 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు తెలిసింది. ఆయా మున్సిపాలిటీలలో సిబ్బంది, గ్రామ పంచాయతీలలో సెక్రటరీలు ఫీల్డ్ మీదికి వెళ్లి ఇంటి స్థల యజమానిని నిల్చోబెట్టి ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఇతర కాగితాలు పరిశీలిస్తున్నారు. ఈనెల 10వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత రెండో విడతలో అధికారులు ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేస్తారు.

## జెసిబి సహాయంతో చెట్ల కొమ్మల తొలగింపు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఎద్దులాపూర్ గ్రామం నుండి జాఫర్ ఖాన్ పేట వరకు ఆర్ అండ్ బి రహదారి ఇరువైపుల మొలిచిన పిచ్చి చెట్లను, ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను జెసిబి సహాయంతో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తొలగించారు. గ్రామంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రజల రాకపోకలకు రహదారి వెంట ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు సారయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా సారయ్య గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహాయంతో ఆదివారం జెసిబి సహాయంతో చెట్ల కొమ్మలు తొలగించడం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆరిఫ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొహమ్మద్ ఆరిఫ్ అలీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ మస్రత్, ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ బాలాజీ సింగ్, ఉపాధ్యక్షులుగా అజయ్, జాయింట్ సెక్రటరీగా చంద్రబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ ఆరిఫ్ అలీ మాట్లాడుతూ వ్యాన్ ఓనర్స్‌కు సమస్యల రాకుండా చర్యలు చేపట్టడంతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పాడుతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి పలువురు పూలమాలలు వేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని అందుగులపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన వేముల లక్ష్మయ్య (58) అనే కేశోరాం ఉద్యోగి మృతి చెందాడు. భార్య మహేశ్వరితో కలిసి కోసం టీవీఎస్ మోపెడ్‌పై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం దేవునిపల్లికి వెళ్తుండగా గోదావరిఖని నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న బస్సు అతివేగంతో ఢీ కొట్టింది. లక్ష్మయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో లక్ష్మయ్య చనిపోగా, అతని భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. భార్య వేముల మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ ఎస్సై స్వామి తెలిపారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తాహసిల్దార్ ఎండి వకీల్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ఎండి వకీల్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరద కాలువ ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి మిడ్ మానేరుకు వస్తున్న ఇన్ ఫ్లో కారణంగా మిడ్ మానేరు నుండి లోయర్ మానేరు డ్యామ్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అధికారులు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మానేరు డ్యాం ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి నీటిని మానేరు నదిలోకి విడుదల చేయడం జరుగుతుందన్నారు. కావున నది పరివాహక ప్రాంత ప్రజలు దృష్టిలో పెట్టుకొని పశువులు, గొర్రెలు, మేకలు మొదలగునవి వెళ్లకుండా చూడాలని, అలాగే గొర్రె కాపరులు, మత్స్యకారులు చాపల వేటకు,రైతులు మానేరు నది వైపు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని తాహసిల్దార్ ఎండి వకీల్ సూచించారు.

## లక్ష్యం కోసం నిరంతరం పోరాటం చేయాలి

**- సింగరేణి ఎక్స్ ప్లోజీవ్స్ జీఎం దేబ్దూలల్ బైద్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మనము అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం పోరాటం చేయాలని సింగరేణి ఎక్స్ ప్లోజీవ్స్ జీఎం దేబ్దూలల్ బైద్య అన్నారు. సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో ఆదివారం సాయంత్రం అండర్-16 క్రికెట్ పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. పెద్దపల్లి ఎస్.జి.ఎఫ్.టి కెప్టెన్, రత్నాపూర్‌కు చెందిన పల్లె సాక్షిత్ రావు ఆధ్వర్యంలో రెండు రోజులుగా సాగిన ఈ పోటీలలో పోటీలకు ముఖ్యఅతిథిగా జీఎం విచ్చేశారు. ప్రతి క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని అన్నారు. గెలిచిన సంతోష పడవద్దని, ఓడిన బాధ పడవద్దని అన్నారు. ప్రతిరోజు ఏ క్రీడల్లో మనం అనుకున్న విధంగా సాధన చేయాలని ఆయన అన్నారు. మనము అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించి పోరాటం చేసి ఫలితం పొందాలన్నారు. ఫైనల్‌లో గోదావరి ఖని జట్టుపై, సెంటినరీ కాలనీ జట్టు గెలుపొందింది. విజేతలకు జీఎం బైద్య బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ఫ్యాకల్టీ బుద్ధుల రవీందర్, సీనియర్ పాత్రికేయులు పీవీరావు, బుర్ర తిరుపతి, చిందం రమేష్, పీఈటీ శేఖర్‌తో పాటు తన్నీరు ప్రదీప్, సందేవేన కుమార్, సాంబటూరి జగ్గూ, సెంటినరీ కాలనీ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావు, కృష్ణవేణి కెప్టెన్ ఆర్.యశ్వంత్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి భారీ గెలుపు ఖాయం

**-జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాబోయే పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయఢంకా మోగించబోతున్నదని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టాభద్రుల ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ సభ్యులకు ధరఖాస్తు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బిజెపి గెలుచుకుందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఎక్కువ స్థానాలను గెలుచుకొని రికార్డు సృష్టించిన ఘనత బిజెపికి ఉందన్నారు. రాబోయే కరింనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలో సత్తా చాటుతామని శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపె దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, నాయకులు పర్శ సమ్మయ్య, అక్కెపల్లి క్రాంతి కుమార్, మంథెన కృష్ణ, బెజ్జంకి దిలీప్ కుమార్, రాపర్తి గోపి, శివంగారి సతీష్, ఎండి ఫహీం, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1 ప్రాజెక్ట్‌ను తనిఖీ చేసిన డిఎంఎస్(ఎలెక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాష్ వర్మా

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్‌ను డిఎంఎస్ (ఎలెక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాష్ వర్మా తనిఖీ చేశారు. ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ ఆయనను సాదరంగా ఆహ్వానించి, శాలువా మరియు మొక్కతో సత్కరించారు. ముందుగా వ్యూ-పాయింట్‌ని సందర్శించి కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్ మైన్ మరియు ఓసిపి-1 ఎక్స్-ప్యాన్షన్ కొరకు ప్రతిపాదనలు మరియు సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. బొగ్గు వెలికితీత పనులను కూడా పరిశీలించారు. అనంతరం ఫేస్-2 సబ్ స్టేషన్ భిలాయి ఫీడర్ మరియు ఫేస్-1 సబ్ స్టేషన్‌లలో కూడా తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలో రక్షణపై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, రక్షణ నిర్వహణ పై ప్రణాళికను తయారు చేయడంపై, సంబంధిత అధికారులకు, సూపర్వైజర్‌లకు శిక్షణను ఏర్పాటు చేయాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ-1 మేనేజర్ ఉదయ్ హరిజన్, ఏరియా ఇంజనీర్ విజయ శేఖర్ బాబు, ఓసీపీ-1 ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ భాస్కర్, సిహెచ్‌పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, కాలరి ఇంజనీర్ నజీర్ అహ్మెద్, ఎలెక్ట్రికల్ ఇంజనీర్ రాజు, సిహెచ్‌పి ఇంజనీర్ అరవింద్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, తదీతరులు పాల్గొన్నారు.

## కర్షకరత్న అవార్డు అందుకున్న యాదగిరి శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**




బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికిగాను వ్యవసాయ రంగంలో కర్షక రత్న జాతీయ అవార్డు కలవచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్‌కు అందజేశారు. తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ దక్షిణ భారతదేశ ఎనిమిదవ సాహిత్య సమ్మేళనంలో అందజేశారు. నేర్చుకున్న చదువును సొంత పొలంలో పాటిస్తూ, భూమి సారం కాపాడుకుంటూ వారసత్వ దేశవాళీ వరి విత్తనాలను భావితరాలకు అందించాలనే తపనతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సాగు చేస్తున్న వ్యవసాయం చాలా గొప్పదని అకాడమీ వారు ప్రశంసించారు. వ్యవసాయ శాఖలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తూ ఉన్నత చదువులకు కొరకు దీర్ఘకాలిక సెలవులో ఉన్నప్పటికీ సహజ వ్యవసాయంలో ఈయన కృషి అభినందనీయమని వ్యవసాయంలో ముఖ్యమైన భూమిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించడమే కాక ప్రస్తుత తరానికి మంచి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఉండాలని, పురుగు మందులు విష రసాయనాలు వాడకంలో నియంత్రణ పాటించాలని, ప్రకృతిని కాపాడితేనే అది మనలను కాపాడుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# పోరాట ఫలితమే యారన్ డిపో ఏర్పాటు

**- యారన్ డిపోను సిరిసిల్లలో ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి చేయాలి**

**- తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




సిరిసిల్ల ప్రాంతంలోని పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల పోరాటాల ఫలితంగానే ఈ ఆర్ డిపో ఏర్పాటు అయిందని తెలంగాణ పవ ర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ అన్నారు. ఆదివారం బి.వై. నగర్‌లోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మూశం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న నేతన్నలందరికి ఉపాధి కల్పించాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ మరియు పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ డిమాండ్లలో ఒకటైన ఈ యార్న్ డిపోను ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యార్న్ డిపో ఏర్పాటుకు కృషి చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు చేరుపల్లి సీతారాములు, సిఐటియు పవరూ ్లమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్‌లతోపాటు పోరాటంలో పాల్గొన్న, సహకరించిన ప్రతి ఒక్కరికి సిరిసిల్ల నేతన్నలందరి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో యారన్ ఏర్పాటు చేయడం ద్వారా పవర్లూమ్ పరిశ్రమకు పెట్టుబడి భారం తగ్గి క్రింది స్థాయి యజమానులు,ఆసాములకు లబ్ధి చేకూరి స్వయం సమృద్ధి జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే యారన్ డిపో ను వేములవాడలో కాకుండా పెద్ద సంఖ్య లో పవర్లూమ్‌లతో పరిశ్రమ కేంద్రంగా ఉన్న సిరిసిల్లలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయా లని, కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పనలో భాగంగా వర్కర్ టు ఓనర్ పథకాన్ని కూడా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, ఉడుత రవి, బెజుగం సురేష్, బింగి సంపత్, స్వర్గం శేఖర్, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ పాటశాలలో 1991-92 విద్యా సంవత్సారంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థులు 32 ఏళ్ళ తరువాత మల్లి వారికి చదువు నేర్పిన బడిలోనే కలిసి పాత జ్ఞాపకాలను నేమరవేసుకున్నారు.పూర్వ విద్యార్థి అయిన షేక్ గౌస్ అద్వర్యంలో 1992 సంవత్సర పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్య నేర్పిన పాఠశాల లో కలుసుకున్నారు.అనంతరం 32 ఏళ్ళ తరువాత కలుసుకోవడంతో ఒకరిని ఒకరు మల్లి పరిచయం చేసుకుంటూ గుర్తు పట్టావ అంటు పలకరించుకుం టూ పాత జ్ఞాపకాలను నేమరవేసుకున్నారు.32 ఏళ్ళ తరువాత ఒక్క చోట కలవడంతో వారి వారి కుటుంబ వివరాలు చెప్పుకొని ఆనందం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా తోటి విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేసారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1992లో పదవ తరగతి వరకు విద్యని అబ్యా సించి అందరం విడిపోయి ఎక్కడెక్కడో స్థిరపడి మల్లి ఎక్కడ విడి పోయమో అక్కడే కలవడం ఒక మదురనుబూతిల అనిపించిందని అన్నారు.

## శరన్నవరాత్రుల సందర్భంగా నిత్య అన్న ప్రసాద వితరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



దేవి శరన్నవరాత్రులను పుర స్కరించుకొని గాంధీనగర్ లోని శ్రీ బాలా త్రిపుర సుందరి ట్రేడర్స్ అండ్ కిరా ణం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచంద్ర ప్రారం భించారు. గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన కనక దుర్గ అమ్మవారి మండపం వద్ద తొమ్మిది రోజులపాటు భక్తులకు ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ చేయనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మినారాయణ, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, మాజీ చైర్మన్ ఆడేపు రవీందర్, కాంగ్రెస్ నాయకులు వెల్ముల తిరుపతి రెడ్డి, కాముని నలినికాంత్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్,బాలా త్రిపుర సుందరి ట్రేడర్స్ యజమానులు పీసు మల్లారెడ్డి, బొందుగుల మహేశ్వర్, పోల రజనీకాంత్, కొత్త రమేష్ స్థానికులు,భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామ అంబేద్కర్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దొమ్మటి నరేష్, ఉపాధ్యక్షులుగా గడ్డం వినయ్, రోమాల తిరుపతి, బావండ్ల కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి భాస్కర్, కన్నం హనుమయ్య, రైకంటి దుర్గయ్య, మల్లయ్య, ప్రేమ్ ప్రవీణ్, మదు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడకు నూలు డిపో ఏర్పాటు

**సూర్య ముస్తాబాద్**



వేములవాడకు నూలు డిపో ఏర్పా టు చేసిన సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాల యములో గజ్జెల రాజు ఆధ్వర్య ములో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ ఈ నూలు డిపో ఏర్పాటు చేయడం వలన 30 సంవత్సరాలుగా ఎదురుచూ స్తున్న నేతన్నల కల సాకారమైంది. నూలు డిపోకు 50 కోట్ల నిధులు మం జూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వేలూముల రాంరెడ్డి, ఆరుట్ల మహేష్, మిరుదొడ్డీ బాను, శీల ప్రశాంత్, కారెడ్ల కొండల్ రెడ్డి, కొమురయ్య, రామచంద్ర రెడ్డి, మామిళ్ళ శ్రీకాంత్, కదిరే సత్తాన్న, మరుపాక శంకర్, రాగం కుమార్, బుచ్చయ్య, తాళ్ళ విజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## లోవోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించండి

**- బిజెపి మండల ఉపాధ్యక్షుడు మద్దుల రాజిరెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని మండల బిజెపి ఉపాధ్యక్షుడు మద్దుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గత మూడు నెలలుగా గృహాలకు విద్యుత్ అంతరాయం తీవ్రంగా ఏర్పడుతుందని సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ లేక నానా అవస్థలు పడుతున్నామని సెస్ ఏఈ కి పలు మార్లు సమస్యను విన్నవించిన పట్టిం చుకున్న నాథుడే లేరన్నారు.మూడు నెలలుగా విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనియెడల గ్రామస్తులందరం కలిసి సెస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డితో పాటు గ్రామస్తులు అరుణ్ కుమార్, నర్రా సత్తిరెడ్డి శనిగరపు బబుల్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంఘ భవన ఆవరణలో బతుకమ్మను మహిళలు సామూహికంగా కలిసి పేర్చారు. అనంతరం బతుకమ్మ ఆట ఆడుతూ పాటలు పాడుతూ నమాజ్ చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు.

## ముంగిళ్లు... తంగేడు వనాలు...

**- పల్లె నిండా పచ్చని తంగేడు వృక్షాలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య దైవం. సంవత్సరానికి ఒకసారి గౌరమ్మను తలుచుకొని మురిసిపోయే రోజు. ఇంటిల్లి పాది ఎదురు చూసి పండుగ రాగానే అటు పూల కోసం పరుగులు పెట్టే రోజు. ఒకప్పుడు తంగేడు పూల కోసం ఆ ఇంటి అన్నయ్య, నాన్న, అమ్మ, అమ్మమ్మ, అక్కయ్య, తాతయ్య, ఒకరేంటి అంతా అడవికి పరుగో పరుగు పెట్టేది అలాంటిది ఇప్పుడు ఇంటి ముందే 'తంగేడు పూల' తళుకులు పల్లెనిండా పచ్చని తంగేడు వృక్షాలు 'హరితహారం'తో తంగేడు పూల సమస్య తీరింది. అడవులు అంతరించి పోడంతో తంగేడు పూలు కరువవుతుండగా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన హరితహారం పూల పండుగకు వరంలా మారింది. హరిత హారంలో భాగంగా తంగేడు మొక్కలను పంపిణీ చేయడంతో ఇప్పుడు రోడ్లకు ఇరువైపులా, ఇండ్ల ముంగిటే తంగేడు పూలు లభిస్తున్నాయి. పండుగకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతోషంగా మహిళలు ఈ పూలను తీసుకెళ్లి బతుకమ్మను తయారు చేసుకుంటున్నారు.

## యార్న్ సబ్సిడీ విడుదల చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రభుత్వం నుండి వస్త్ర పరిశ్రమం లోని కార్మికులకు రావాల్సిన10% యారన్ సబ్సిడీని వెంటనే విడు దల చేయాలని లాల్ బహుట చేనేత మరియు పవర్ లూమ్ కార్మిక సంఘం, ఏఐటియుసి ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం నుండి ఇక్కడి కార్మికులకు రావలసిన 10 శాతం యారన్ సబ్సిడీని పండుగల లోపే విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కేకే మహేందర్ రెడ్డిని కోరారు. యార్న్ సబ్సిడీపై తెలంగాణ రాష్ట్ర చేనేత జోలి శాఖ మాత్యులు గౌరవ తుమ్మల నాగేశ్వరరావతో మాట్లాడడం జరిగిందని తొందరలోనే సబ్సిడీ ఇప్పిచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని కేకే మహేందర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అధ్య వేణు, దూసరమేశ్, మోరమోహన్,కాంగ్రెస్ నాయకులు కత్తెర దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## యతి నరసింహానందపై కేసు నమోదు చేయండి

**- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ముస్లిం యువకులు**

**సూర్య గంభీరావుపేట**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గజీయబాద్‌కు చెందిన యతి నరసింహానందపై కేసు నమోదు చేయాలని మండల కేంద్రానికి చెందిన ముస్లిం యువకులు ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలలనుంచి ముస్లిం సమాజం యొక్క మతపరమైన విలువలు భావొద్వేగాలను విమర్శిస్తూ ప్రజల హృదయాలను నొప్పించడమే లక్ష్యంగా ప్రవక్త మహమ్మద్ సళ్ళల్లహూ అలెహి వసల్లం గురించి మత గ్రంథం ఖురాన్‌పైన అభ్యంతరమైన పదాలను ఉపయోగిం చడం జరిగింది. దేశంలో విపరీతమైన అల్లర్లను సృష్టించడానికి మాట మాటకి తప్పు చేస్తూ దేశంలో ఐక్య మతంగా ఉన్న దేశ ప్రజల్లో అల్లర్లు జరిగే విధంగా మాట్లాడడం నిరసిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో యతి నరసింహానందపైన కేసు నమోదు చెయ్యాలని పిర్యాదులో పేర్కొన్నారు.

## చందుర్తిలో ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలంలో ప్రీమియం లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండలంలోని క్రీడాకారులు ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు కోసం సన్నాహాలు చేశారు, ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు మూడపల్లి గ్రామానికి చెందిన బద్దం తిరుమలరెడ్డి క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్లకు ఫీల్డ్, మెమొంటోలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో పుల్కం మధు యాకోబ్, తిరుపతి నాయక్, హమీద్, సుబ్బు, అక్షయ్, విజేందర్, భాస్కర్, అన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# బంతి సాగు... లాభాలు బాగు

## - ఆరుతడి పంటగా పూల తోటలు - పంట మార్పిడితో అధిక లాభాలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఏళ్ల తరబడి మూస పద్ధతిలో ఎవుసం చేసి నష్టాలు చవిచూస్తున్న రైతులు, ఇప్పుడు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్నిచ్చే పంటల వైపు మళ్లుతున్నారు. బంతి పూలకు మార్కెటులో మంచి గిరాకీ ఉంటుంది. పసుపు, నారింజ, ఎరుపు వంటి ఆకర్షణీయమైన రంగులో కనువిందు చేసే ఈ పూల పంటను సంవత్సరం పొడుగునా సాగు చేయవచ్చు. బంతి పూల తోటల పెంపకంతో సన్న, చిన్న కారు రైతులు మంచి లాభాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పులను పండుగ సమయంలో, వివిధ వేడుకల్లో అలంకరణ కోసం విరివిరిగా వినియోగిస్తారు. అందుకే బంతి ఆదాయానికి పూలబాట వంటిది. అలాంటి బంతిపూలను ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట, అక్క పెల్లి



గ్రామాలకు చెందిన రైతులు సాగు చేస్తున్నారు. వివిధ కాలాల్లో వచ్చే శుభకార్యాలకు దృష్టిలో పెట్టుకొని రైతులు సీజన్లో పంటలు చేతికందేలా సాగు చేస్తూ అధిక లాభాలు గడుస్తున్నారు. అందులో



భాగంగానే పూల తోటల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. తక్కువ నీటి వినియోగంతో పాటు, అనుకూలంగా లేని నేలల్లో ఆరుతడి పంటలు పండిస్తూనే పూల తోటలను పెంచుతూ అదిక లాభం పొందచ్చని ఒప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# సింగరేణి కార్మికులను నయవంచనకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -నికర లాభాల నుండి 33 శాతం వాటా కార్మికులకు చెల్లించాల్సిందే -నిరసన దీక్షను పోలీసులు అడ్డుకోవడం సరికాదు

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు లాభాలు తీసుకువస్తే, ఆ లాభాల నుంచి ఇచ్చే వాటా విషయం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికుల ను, వారి కుటుంబాలను నయవంచనకు గురి చేస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ నేత కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ ఆర్జించిన నికర లాభాలు రూ.4701 కోట్ల పై 33 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాటాడారు. సింగరేణి కాలరీస్ ప్రకటించిన నికర లాభాలు రూ.4701 కోట్ల నుంచి రూ.2289 కోట్లు కోత విధించి కేవలం రూ. 2412 కోట్లపై 33 శాతం వాటా అని ప్రకటించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేసి మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందని అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జించిన నికర లాభాల నుండి 33 శాతం కార్మికులకు చెల్లించకుండా కేవలం 16శాతం మాత్రమే కార్మికులకు చెల్లించి మోసం చేయడా నికి కార్మికులు గమనించాలని కోరారు. స్వయంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో సింగరేణి లాభాల వాటను ప్రకటించారని దాని ప్రకారమే కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ప్రజలకు, కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా పోరాడుతుందని, పోలీసులతో తమ ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా నికర లాభాల నుంచి 33 శాతం వాటా సింగరేణి కార్మికులకు వెంటనే చెల్లించాలని మాజీ మంత్రి ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్క సుమన్, కోవా లక్ష్మి, నడిపెల్లి దివాకర్ రావు, పుట్ట మధుకర్, జాతీయస్థాయి కార్మిక నాయకురాలు రాపెల్లి విజయలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక



సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కేంద్ర ఉపాధ్యక్షులు బడికల సంపత్, ఆర్జీ-1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, పెట్టెం లక్ష్మణ్, మేడిపల్లి సంపత్, మల్రాజు శ్రీనివాసరావు, బడితెల సమ్మయ్య, ఎల్.వెంకటేష్, పొలాడి శ్రీనివాసరావు, ఐ.సత్యం, శేషగిరి, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, నడిపెల్లి విజిత్ రావు, జె.రవి, ఎం.రాజేశం, కార్పోరేటర్ లు గాదం విజయ, కలవచర్ల కృష్ణవేణి, కవితా సరోజిని, ముద్దసాని సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 1991- 92 సంవత్సర 10వ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం రోజున కరీంనగర్ లో జరిగింది. 1991-92 బ్యాచ్ పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 32 ఏళ్ళ తరువాత కలిసి పాత జ్ఞాపకాలను నేమర వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు గట్టు బాబు, గౌస్, అనుపమ, సుభాషిణి ఆద్వర్యంలో సమ్మేళనం ఏర్పాటు చేసుకొని కలుసుకున్నారు .32 ఏళ్ళ తరువాత ఒక్క చోట కలవడంతో ఆనందం వ్యక్తం చేసారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1992 లో పదవ తరగతి వరకు విద్యని అబ్యాసించి అందరం విడిపోయి ఎక్కడెక్కడో స్థిరపడి మళ్ళీ కలవడం ఒక మధురానుబూతి అనిపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాంటయ పాలెం వంశీ కృష్ణ, పులి శ్రీధర్ గౌడ్, మూట శ్రీనివాస్, మార్కం డేయ, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్యమే మహాభాగ్యం - ఓటే మీ ఆయుధం

## - లక్ష్ విద్యా సంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్

**సూర్య మానకొండూర్**

మానకొండూరు మండలంలోని సుప్రీం ఫంక్షన్ హాల్లో జే.ఈ.ఐ. హెచ్ వారు నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో లక్ష్ విద్యా సంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్ భాగస్వామ్యం వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో పలువురికి ఉచితంగా బీపీ, షుగర్, థైరాయిడ్, రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్తాఖ్ అలీ ఆరోగ్యకర జీవన శైలిని గురించి వివరించారు. అంతేకాకుండా ఈరోజుల్లో ఆరోగ్యంగా ఉండడం అంటే ఆదాయాన్ని సమకూర్చుకున్నట్లే అని తెలియజేశారు. శిబిరానికి విచ్చేసిన పట్టభద్రులతో ముచ్చటించి శాసనమండలి ఎన్నికలపై అవగాహన కల్పించారు. రాబోయే సంవత్సరానికి కేటాయించనున్న బడ్జెట్లో పట్టభద్రుల తరపున తాను గళమై పట్టభద్రుల సంక్షేమ నిధి శాతాన్ని పెంచేలా, పట్టభద్రులకు కూడా హెల్త్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేస్తానన్నారు. అనంతరం వారిచే ఓటు నమోదు చేయించారు. రాబోయే శాసన మండలి ఎన్నికల్లో పట్టభద్రులు చైతన్యంగా ఉండి ప్రయోజనాలు చేకూర్చే నాయకున్ని ఎన్నుకోవాలని, నిరుద్యోగానికి స్వస్తి పలకాలని హితవు పలికారు.

# ఆర్టీసీ డ్రైవర్ హఠాన్మరణం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ ఠాగూర్ రమేష్ సింగ్ (46) డ్యూటీ చేస్తుండగా ఆదివారం మృతి చెందాడు. డ్రైవర్ ఠాగూర్ రమేశ్ సింగ్ ఆదివారం విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ వెళ్తున్న సమయంలో గజ్వేల్ ప్రాంతంలో అతనికి ఛాతిలో నొప్పి రావడంతో ఈ విషయాన్ని కండక్టర్ కు తెలుపగా, ప్రయాణికుల సహాయంతో రమేష్ ను 108లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందాడు. మృతుడు సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామానికి చెందినవాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు కలరు.

**రమేష్ మృతి పట్ల పలువురి సంతాపం....**

విధి నిర్వహణ చేస్తూ ఆర్టిసి డ్రైవర్ రమేష్ సింగ్ హఠాత్ మరణం పట్ల హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్, ఉద్యోగులు టీఎస్ సింగ్, ఎల్. సారయ్య, జీఎస్ రెడ్డి, కే. అశోక్ బాబు, రవీందర్, ప్రభాకర్, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కాగా విధి నిర్వహణలో మృతి చెందిన రమేష్ కుటుంబాన్ని ఆర్టీసీ అధికారులు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కనుల పండువగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

## - వైష్ణవీ అలంకరణలో అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రులు వైభవంగా ప్రారంభమైనాయి. నాల్గోవ రోజైనా ఆదివారం దుర్గాభవానీ అమ్మవారు వైష్ణవీ అలంకరణలో గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. అమ్మవారి దీక్షదారులకు, భక్తులకు అన్నప్రసాధ వితరణ చేసారు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.



# అంబరాన్నంటిన బంగారు బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



వైశ్య సేవా కేంద్రం, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల సమన్వయంతో గాంధీ రోడ్ లోని వైశ్యభవన్‌లో ఆదివారం బంగారు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. వాడ వాడల నుండి, వివిధ గ్రామాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అందముగా అలంకరించిన బతుకమ్మలను తీస్కోని వొచ్చి బతుకమ్మ పాటలు, ఆటలతో కోలాటాలతో దాండియా ఆటలతో దుర్గామాత అమ్మవారిని పూజించటం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ,గంగుల రజిత, మరియు జి స్వరూప రాణి, పిట్టల వినోద శ్రీనివాస్, వంగల శ్రీదేవి పవన్, కొలిపాక అంజయ్య తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి వాసవి మాత అమ్మవారికి, దుర్గామాత అమ్మవారికి పూలు సమర్పించి పూజలు గావించిరి. ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ నందు అతిపెద్ద పండుగగా తొమ్మిది రోజులపాటు రకరకాల పూలతో దుర్గామాతని పూజించి కొలవటం పరిపూర్ణ ఆశీస్సులు పొందటం తెలంగాణ బిడ్డలుగా మనమందరం గర్వించాలన్నారు. వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాలకి అందించాలి మనము ఆచరించాలి అందరి పట్ల ప్రేమ అనురాగాలతో మెలగటానికి పండుగలు ప్రతీతి అని తెలుపుతు యావత్ మహిళా లోకం ఆనందించుటకై ఈ బంగారు బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేసామన్నారు. వైశ్య సేవా కేంద్రం కల్చరల్ అండ్ డివోషనల్ కోఆర్డినేటర్ నలుమాచు చంద్రశేఖర్ మాట్లాడుతూ వైశ్య సేవా కేంద్రం నూతనపాలక వర్గం ఏర్పడిన తర్వాత మొదటిసారిగాబంగారు బతుకమ్మ సంబరాలు చేయడం చాలా ఆనందంగా ఉందని,తీసుకొచ్చిన బతుకమ్మల్లో నుండి మొదటి,ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సిలేషన్ బహుమతులు అందించామని, ప్రతిపావు గంటకి ఒక లక్కీ వుమెన్ గిఫ్ట్ అందించామని, అలాగే ప్రతి ఒక ఉమెన్‌కి పార్టిసిపెంట్ గిఫ్ట్ ఇచ్చామని, అనంతరం అల్పాహారం అందించామని పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా సోదరీమణులకు ముందస్తు సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కోస్పాన్సర్స్‌గా వ్యవహరించిన చందా న్యూరో ట్రామా కేర్ సెంటర్ డాక్టర్ చంద్ర శ్రీనివాసరావు-డా.లీల శర్వాణి, విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత పులి ప్రసన్న హరికృష్ణ, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ శాఖ చీఫ్ మేనేజర్ షరీఫ్,సంజయ్ మరియు మార్కెటింగ్ టీం శ్రీనివాస్, భ్రమరాంబిక షాపింగ్ మాల్ అధినేత వెంగళ రామ్మూర్తి శ్రీదేవిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందించారు, అనంతరం ముఖ్య అతిథులకు సన్మానం గావించిరి. ఈ కార్యక్రమంలో వైశ్య సేవా కేంద్రం మాజీ అధ్యక్షులు పెద్ది రాములు గౌరి శెట్టి మునిందర్ బొడ్ల కృష్ణ నాగమల్ల మధుసూదన్ ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్,కోశాధికారి ముస్త్యాల రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం,కోశాధికారి పడకంటి శ్రీనివాస్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న, పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సాయికృష్ణ,పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయి కృష్ణ వివిధ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘాల పాలకవర్గము అధ్యక్షులు మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయదుర్గ కాలనీలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం

**08 సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 39 వ డివిజన్‌లోని విద్యానగర్ విజయదుర్గ కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఎన్నమనేని నిహారిక ప్రకాష్ రావులు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని తమ చేతుల మీదుగా వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. నాలుగవ రోజు లలితా త్రిపురా సుంధరీ దేవి అవతారంలో దర్శన మిచ్చిన దుర్గమాత అమ్మవారికి నిహారిక ప్రకాష్ రావు దంపతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శివపార్వతులను పల్లకి సేవలో ఊరేగింపు చేశారు. వైభవంగా సాగిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. తదనంతరం కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు నిహారిక ప్రకాష్ రావు దంపతులు అన్నధాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కార్తీక్, రమణారెడ్డి, రత్నాకర్ రెడ్డి, అశోక్ రావు,భూమయ్య, సుధాకర్, డివిజన్ మహిళలు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుని పరామర్శించిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తండ్రి బర్ల శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని రామయ్యపల్లి మాజీ సర్పంచ్ బుద్దర్తి బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ వనం రాంచందర్ రావులు పరామర్శించి, వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామయ్య పల్లి గ్రామ మాజీ కో ఆప్షన్ సభ్యులు బావు కత్తెరసాల, కాంగ్రెస్ నాయకులు వరల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉమ్మడి కమాన్ పూర్ మండలం లో పలు బాధిత కుటుంబాలను శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. మాజీ వైస్ ఎంపీపీ బెల్లంకొండ విజేందర్ రెడ్డి అమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అల్లూరు లో బొగ్గుల చిన్నయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, గొడిశేల శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సింగరేణి ఉద్యోగం ఒకపక్క, బాడీ బిల్డింగ్ మరోపక్క

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యో గులు ఉద్యోగం ఒకపక్క బాడీ బిల్డింగ్ మరోపక్క నిర్వహిస్తున్నారు. ఆర్జీ-2 డివిజన్ డిపార్ట్మెంటల్ పోటీ లను 8వ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు నిర్వహించారు. డిపార్ట్మెం టల్ బాడీ బిల్డింగ్ వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఉద్యోగులు ఉత్సహంగా పోటీలలో పాల్గొని బాడీ బిల్డింగ్ చేశారు. ఉద్యోగం చేస్తు పోటీలలో పాల్గొంటున్న ఉద్యోగులను పలువురు అధికారులు అభినందించారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ యాన్ డిపో మంజూరు చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, యాను డిపోకు సహకరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్లా శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ల చిత్రపటానికి ఆదివారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, తాజా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్, మ్యాకల గణేష్, ఉలిసే గిరి ప్రసాద్, చిలుక త్రిభువన్, దారం రామచంద్రం, దేవుడు మల్లేశం, మర్రి లక్ష్మణ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక లయన్స్ యూత్ ఆధ్వర్యంలో శరన్న వత్రులలో భాగంగా నెలకొల్పిన మహాశక్తి అమ్మవారికి ఆదివారం రోజున మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్తా సత్తయ్య సిరికొండ శ్రీనివాస్ పులి సత్యం సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ కత్తి తిరుపతి పొంచెట్టి రాఖేస్ త్రిభువన్ రవి లక్ష్మను మల్లయ్య ఈశ్వర్ తదితరులు లయన్స్ యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**



క్రీడలతో క్రీడాకారులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందితాయని వీణవంక ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గొట్టే పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా వీణవంక ఎస్ఐ తోట తిరుపతి ఆదివారం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శరీర దారుఢ్యాన్ని పెంచుకోవాలని, డ్రగ్స్, గంజాయి నుండి దూరంగా ఉండాలని, గ్రామాలలో గాంజా గాని డ్రగ్స్ వినియోగిస్తున్నారని తెలిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, చెడు వ్యసనాలకు బానిసై చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేసి చట్ట పరిధిలో శిక్షించబడతారని తెలిపారు. అదే విధంగా తెలంగాణలో రానున్న సద్దుల బతుకమ్మ వేడుకలో కానీ దసరా రోజు గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళల పట్ల, సీనియర్ సిటిజన్స్ పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని అన్నారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, వీటన్నింటికీ యువత, గ్రామస్తులు సహకరించుకోవాలని సూచించారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో పిట్లం గ్రామానికి చెందిన కంచం నర్సింలు 70వ జన్మదిన సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు దుస్తులు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అనాధ వృద్ధులను అక్కున చేర్చుకొని స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న ఆశ్రమాలకు ప్రభుత్వం, దాతలు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని నర్సింలు అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి కి ఉత్తమ షార్ట్ ఫిల్మ్ నిర్మాత అవార్డు

**సూర్య, చొప్పదండి**




ఒడిస్సాలో జరగబోయే అంతర్జాతీయ చలనచిత్ర ఫెస్టివల్ అవార్డ్స్ జరుగనున్న నేపథ్యంలో యూట్యూబ్ విభాగంలో 'తాగుబోతు తండ్రి' షార్ట్ ఫిలిమ్‌కు గాను ఉత్తమ ప్రాంతీయ చిత్ర నిర్మాణం చేసినందుకుగాను తాళ్లపల్లి ఛత్రపతి శ్రీనివాస్‌కు, ఆ అవార్డ్స్ కార్యక్రమంలో బెస్ట్ ప్రాంతీయ షార్ట్ ఫిలిమ్ ప్రొడ్యూసర్ విభాగంలో అవార్డు ప్రకటించారు. శ్రీనివాస్ బ్రింద క్రియేషన్స్ పై పలు షార్ట్ ఫీలిమ్స్ నిర్మాణం చేశారు. ఈ సినిమాకు షైని కళ్యాణ్ దర్శకులు కాగా ఇతర ప్రముఖ నటి నటులు షార్ట్ ఫీలిమ్స్ విభాగం లో నటించారు.ఈ షార్ట్ ఫిలిమ్ ను ఇప్పటికి పది లక్షల యాభై వేల వీక్షకులు వీక్షించారు.దాదాపు 3 ఛానెల్స్ 90చిత్రాలు వరకు నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఏ షార్ట్ ఫిలిమ్ అయినా సమాజానికి ఉపయోగపడే విధంగా, మంచి మెసేజ్ ఒరింటెడ్ షార్ట్ ఫీలిమ్స్ చిత్రికరించారు. ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివల్ ఆర్గనైజషన్ వారికి, ముఖ్యంగా పణింద్ర ప్రసాద్ కు ఈ సందర్భంగా ఛత్రపతి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి విధ్వంసం సృష్టించి చెరువు కట్టపై చెట్ల తొలగింపు

## - అక్రమంగా కలప తరలింపు - ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ప్రకృతి విధ్వంసం సృష్టిస్తూ ఒకవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణ సమతుల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వన మహోత్సవ కార్యక్రమంలో గ్రామ, గ్రామాన నర్సరీ ఏర్పాటు చేసి, బృహత్తరమైన చెట్ల పెంపకాన్ని చేపడుతుంటే, వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ అధికారులు ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ, పై అధికారులకు తెలియకుండా, మూకుమ్మడిగా ఊర చెరువు కట్ట పైనున్న చెట్లను తొలగించి, సొమ్ము చేసుకుంటున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... శనివారం గుట్టుచప్పుడు కాకుండా చెట్లను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ఒక లోడును తరలించగా, ఆదివారం ట్రాక్టర్ లో అక్రమంగా లోడ్ చేయగా, గ్రామస్తులు విషయాన్ని జిల్లా నీటిపారుదల శాఖ డిఈఈ రవీందర్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఆయన ఇరిగేషన్ కు సంబంధించిన ముగ్గురు లష్కర్ లను పంపించగా అప్పటికే కింద కలపను ఆన్ లోడ్ చేసి పరారయ్యాడు. అయితే కారోబార్ దగ్గర ఉండి కలపను నరికి



వేయించడంపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. ఈ తతంగ^మంతా స్పెషల్ ఆఫీసర్ కు తెలియకుండా చేయడంపై స్పెషల్ ఆఫీసర్ కరణ్ కుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కలప నరికివేతకు భారీ మొత్తంలో చేతులు మారినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే మండలంలోని గ్రామాలలో చెరువు కట్టలపై ఉన్న చెట్లను నిబంధనలకు విరుద్ధంగా, ఎవరైనా వ్యక్తులు తొలగించినట్లయితే, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని, డిఈ హెచ్చరించారు. సోమవారం బేతిగల్ లో క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతామని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## - 28 ఎండ్లకు ఒకే వేదికపై కలుసుకున్న వంద మంది 1996-97పూర్వ విద్యార్థులు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97వ 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. చిన్నతనంలో చదువుకునే రోజుల్లో చేసి అల్లరి స్నేహితుల కోసం అందరితో కలిసిన ఆటలు ఫైటింగ్ లు చిన్నచిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 28 ఏళ్ల తర్వాత కలుసుకొని ఆనందంగా గడిపారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా చేసుకొని దాదాపు 100మంది పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న



ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు, బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురువులు చీకోటి రమణయ్య, రవీందర్, తిరుపతి, పూర్వ విద్యార్థులు బరిగెల సంపత్, అప్పాల సమ్మయ్య, అబ్బాస్, మార్క పరశురాములు, కూన పరిశరాములు, పల్లె శ్రీనివాస్, జనగాటి శ్రీనివాస్, తాటిపల్లి సంపత్, పొన్నం తిరుపతి, గుమ్మడి స్వామి, పున్నం రవీందర్, వంశీ, బందుల తిరుపతి, బరిగేల మోహన్, కనకం రవీందర్, శ్రీనివాసచారి, రాములు, చంద్రారెడ్డి, చానకొండ రవీందర్, నజీముద్దీన్, వెంకటేశ్వర్లు, కవిత రెడ్డి, సరిత, మధుసూదన్ రెడ్డి, బ్రహ్మాచారి, సంతోష్ రెడ్డి, పల్లె శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, సరిత మంజుల, నర్ర సుజాత విజయనిర్మల, ఇందిర, శారద, వనిత, రమ, (శీలత, ముంతాజ్ ఫైజిమ తదితరులు పాల్గొన్నారు.

# 41 ఏళ్లకు దళిత కుటుంబాలకు దక్కినభూమి..

## - డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ గ్రామస్తులతో కలిసి పోరాట ఫలితం..

**సూర్య కొత్తపల్లి / రామడుగు**



ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 41 ఏళ్లకు భూ కబ్జాదారుల నుండి అధికారులు స్వాధీన పరుచుకుని తిరిగి దళిత కుటుంబాలకు ప్రభుత్వం అప్పజెప్పింది. వివరాలలోకి వెళితే రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సర్వేనెంబర్‌లో నాలుగు ఎకరాల 22 గుంటలు గత 41 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు ఇండ్ల స్థలాల కోసంఅప్పట్లోనే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.. కాలక్రమమైన దళిత కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఇబ్బంది వల్ల ఇండ్ల నిర్మాణం ఆగిపోవడం వల్ల మండల మాజీ ప్రజా ప్రతినిధులు ఈ భూమిని కబ్జా చేసుకున్నారని దళితులు ఆరోపిస్తూ వస్తున్నారు.. ఈ భూమిని పరిరక్షించి మళ్లీ దళిత కుటుంబాలకు స్వాధీన పరచాలని గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వానికి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. అయినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. కాగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో ఈ సమస్యను పరిష్కరించాలని దళిత కుటుంబాలు పెద్ద మనుషులు ఇదే గ్రామానికి చెందిన డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి గత 18 నెలల నుండి పోరాటాన్ని విస్తృతం చేశారు.. ఈ క్రమంలో ఆర్డీవో మహేశ్వర్ ఆదేశాల మేరకు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే బృందంసభ్యులు ముయిజ్ కర్ణాకర్ మనోజ్ రెండు దఫాలుగా సర్వే చేపట్టి భూ సమస్యను హద్దులు చూపిసమస్యను పరిష్కరించారు. దీంతో దళిత కుటుంబాలు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిహర్షం వ్యక్తం చేశారు.. గత 41 ఏళ్లుగా పరిష్కారం కానీ ఈ సమస్యను కొద్ది నెలల్లో కనకం వంశీ ప్రత్యేక చొరవతోసమస్యను పరిష్కరించినందుకు ఆయనను గ్రామస్తులు అభినందిస్తున్నారు..

# రాకం లింగమూర్తి మరణం తీరని లోటు

## - ఎర్ర జెండా కప్పి నివాళులర్పించిన సీపీఐ నాయకులు

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ కండక్టర్, సిపిఐ కార్యకర్త రాకం లింగమూర్తి అకాల మరణం తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటీసీ అందె స్వామి, మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న లింగమూర్తి హఠాత్తుగా బిపి తక్కువై పల్స్ పడిపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందారని, లింగమూర్తి భౌతిక కాయాన్ని చిగురుమామిడి లో ఆయన నివాసం వద్ద ఉంచగా సిపిఐ నాయకులు ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లింగమూర్తి మొదటి నుండి సిపిఐ సభ్యుడుగా కొనసాగుతూ గతంలో చిగురుమామిళ్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా కూడా పోటీ చేశాడని ప్రజలకు సేవ చేయాలనే తపన ఉండేదని ఆర్టీసీ కండక్టర్ గా ఉద్యోగం వచ్చిన తర్వాత ఉద్యోగం చేసుకుంటూ ఉన్నాడని అయినప్పటికీ తన వారసత్వంగా తన భార్య రాగం అంజవ్వను అనేకసార్లు వార్డు సభ్యురాలుగా పోటీ చేయించి గెలిపించారని, సీపీఐ పార్టీ సభ్యులుగా వారి కుటుంబం ఉందని, పార్టీ బలోపేతం కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చిన లింగమూర్తి మరణం సిపిఐ కి వారి కుటుంబానికి తీరనిలోటని వారి మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండలుగా ఉంటుందని స్వామి, లక్ష్మారెడ్డి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి, కొయ్యాడ సృజన్ కుమార్, గడిపె మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ, అందె చిన్న స్వామి, ముద్రకొల రాజయ్య, మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ, గ్రామ శాఖ కార్యదర్శి అల్లెపు జంపయ్య తదితరులు ఉన్నారు.




# హిందూ సంఘటీత శక్తితోనే జాతి నిలబడుతుంది

## -జాగృతి అసోసియేటెడ్ ఎడిటర్ కుర్ర దుర్గారెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

శౌర్య పరాక్రమమైన వ్యక్తులు ఉన్నప్పటికీ వందల సంవత్సరాలు బానిసత్వంలో బతకడం వెనక సమిష్టితత్వం లోపించడమే ప్రధాన కారణమని, దానినుండి దేశాప్రజలను సురక్షితంగా ఉంచడం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పనిచేస్తున్నదని జాగృతి అసోసియేటెడ్ ఎడిటర్ కుర్ర దుర్గారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రారంభిక్ శిక్ష వర్గ ముగింపు కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, హిందూ జాతి సంఘటీత శక్తి ద్వారా మాత్రమే దేశం మనుగడ సాధించ గలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందుకోసమే డాక్టర్ హెగ్డే వార్ వందేళ్ల క్రితమే ఆలోచన చేసి సంఘాన్ని స్థాపించారాని తెలిపారు. హిందూ సమాజం అనేక పండగలను చేసుకోవడం జరుగుతోందని, విజయాలను అందించే విజయదశమి ప్రత్యేకమైనదని అన్నారు. ప్రారంభిక్ వర్గ ముగింపు సందర్భగా శిక్షర్థులు చేసిన పద సంచలనం ఆకట్టుకుంది. ఆర్ఎస్ఎస్ ప్రత్యేక వాయిద్యాలతో ప్రధాన వీధుల గుండా రూట్ మార్చ్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సర్ కార్యవాహా కొంపాల రాజన్న, మల్లోజుల కిషన్ జీ, గడ్డి రమేష్, రామగిరి శ్రీనివాస్, ప్రయకరావు నాగరాజు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పుట్ట సదయ్య, పల్లె సధానందం, పర్శ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, వియ్యంకార్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో బతుకమ్మ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి:-**

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ లో మెట్‌పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ ఆద్వ ర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మతో ప్రయాణికులు, మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్, నాగన్న, సురేష్, రాఘవ, నగేష్, రాజేష్, పద్మ, శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నూలు డిపో మంజూరు పట్ల కాంగ్రెస్ హర్షం

## - వేములవాడలో సీఎం, మంత్రి పొన్నం, విప్ ఆది చిత్రపటాలకు పాలాభిషేకాలు

## - ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపిన పార్టీ శ్రేణులు

**సూర్య వేములవాడ**

వేములవాడ కేంద్రంగా యారన్(నూలు) డిపోను ఏర్పాటు చేసి, రూ .50 కోట్ల నిధులను కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందుకు కృషి చేసిన మంత్రులు బట్టి విక్రమార్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆదివారం కృతజ్ఞతలు తెలిపి, రాజన్న ఆలయం ముందు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ లు మాట్లాడుతూ యారన్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం వ్యక్తం అవుతుందని తెలిపారు. దాదాపు 30



సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరిందని, ఇక వారి కష్టాలు తీరనున్నాయని వారన్నారు. వేములవాడ కేంద్రంగా యారన్ డిపోను ఏర్పాటు చేయడం వలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలలోని సుమారు 30 వేల మరమగ్గాల కార్మికులకు నేరుగా లబ్ది చేకూరనున్నదని, చెప్పారు. యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా వారి ఉపాధి లభిస్తుందన్నారు. మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలును టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు.దసరా కానుకగా నూలు డిపోను మంజూరు చేసి.. రూ 50 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇప్పపుల అజయ్ నాయకులు సంఘ స్వామి యాదవ్, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, పులి రాంబాబు గౌడ్, గూడూరి మధు, తోట రాజు, ముప్పిడి శ్రీనివాస్, కోలకాని రాజు, నాగుల రాము గౌడ్, ముప్పిడి శ్రీధర్, నాగుల విష్ణు, దాడి మల్లేశం, పీర్ మహమ్మద్, పుల్కం రాజు, జడల శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, వస్తాది కృష్ణ, వలి, అంబాటి చందు, నాగుల మహేష్, బైరి సతీష్ (పండు) పోన్ చెట్టి శంకర్, వెంకన్న, సాయి తదితరులు ఉన్నారు.



## యూనిఫాం సర్వీసెస్, పోలీసుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలానికి చెందిన సెంట్రల్, స్టేట్ పోలీస్ శాఖ లో విధులు నిర్వహిస్తున్న వారంతా ఆదివారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఏర్పాట ుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. మండలానికి చెందిన దాదాపు 120 మంది సెంట్రల్, స్టేట్ పోలీస్ విభాగాలలో ఉద్యోగాలు సాధించి మండలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. వివిధ సంవత్సరాల బ్యాచ్ లకు చెందిన సుమారు 70 మంది పోలీసులంతా ఒకచోట చేరడంతో పండుగ వాతా వరణం నెలకొంది. ప్రతి సంవత్సరం ఇదే విధంగా పోలీసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పండగల నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నేటి యువత వీరందరిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను చేరుకుని ఈ ప్రాంతానికి మరింత వన్నె తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. సిఐలు రాజయ్య, సురేష్ కుమార్ ఆర్ ఐ శ్రీధర్, జైలర్ శ్రీనివాస్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శంకర్ సింగ్, ఏఎస్ఐ లక్ష్మయ్య, రిటైర్డ్ ఎస్ఐ లు, స్టేట్ పోలీస్ శాఖలు పనిచేస్తున్న అధికారులు సిబ్బంది, సెంట్రల్ యూనిఫామ్ సర్వీస్ లలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమ మనుగడకు ప్రభుత్వ అడుగులు

### - కేకే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



చితికి పోతున్న నేతన్నల బతుకులను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని అందులో భాగంగానే ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.సిరిసిల్లలో యారన్ డిపో ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 30 ఏళ్లుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వర్గాలు ఎదురుచూస్తున్న యారన్ డిపో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం దీని కోసం 50 కోట్ల నిధులు విడుదల చేయడం హర్షణీయమని అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇక్కడి నేత కార్మికులను ఆదుకోవ డానికి అనేక పథకాలను అమలు చేయడం జరిగిందని ఇందులో భాగంగా అంత్యోదయ కార్డులు,విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం జరిగింద న్నారు.అప్పుడే యారన్ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఆ తర్వాత వచ్చిన టిఆర్ఎస్ సర్కార్ నేత కార్మికులను విస్మరించి కంటి తూరూపు చర్యలు చేపట్టిందని అన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం వేములవాడ కేంద్రంగా నూలు డిపో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఇక్కడి ఆసాములకు,కార్మికులకు ఎక్కువ శాతం లబ్ధి చేకూరేల ఉందని కేకే మహేందర్ రెడ్డి తెలిపారు.

## యారన్ డిపోను హర్షిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా యారన్ డిపో మంజూరు చేయడానికి హర్షిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాన్ని నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులకు పాలాభిషేకం నిర్వహించారు.సిరిసిల్ల నేతన్నల చిరకాల స్వప్నం యారన్ డిపో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఏర్పాటుకు జీవో విడుదల చేయగా హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతన్న విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ గౌడ్,శ్రీధర్ బాబు,ఆది శ్రీనివాస్,సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వర్గాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న యారన్ డిపో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం హర్షనీయమని అన్నారు డిపో ఏర్పాటుకు కృషి చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ ఆది శ్రీనివాస్ తుమ్మల నాగేశ్వరరావు, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష నామినేషన్ల పర్వం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నిక కోసం ఆదివారం రోజున నామినేషన్ ప్రక్రియ మొదలైంది.అధ్యక్ష పదవి కోసం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి.జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల ప్రక్రియ నేటి నుండి మొదలైంది.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికల్లో మొదటి దఫా సిరిసిల్లకు అధ్యక్ష పదవి అవకాశం రాక ఈసారి వేములవాడకు అవకాశం దక్కనుంది.వేములవాడ ప్రాంతం నుండి నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి.వచ్చే ఆదివారం ఎన్నికల ప్రక్రియ జరగనుంది.ఈ ఎన్నికల్లో అధ్యక్షున్ని ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు.ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు అగిరి వెంకటేశం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందా రాజు వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కటకం సత్తయ్య,కొత్తపల్లి శ్రీనివాస్,అల్లాడి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పడిగెల రవీందర్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామానికి చెందిన పడిగెల రవింధర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం రవింధర్ రెడ్డి తెరాస నాయకునిగా అనేక నిర్మాణాత్మక, ఆందోళాత్మక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అప్పటి ప్రభుత్వం ఉద్యమించిన ఉద్యమకారులను, కళాకారులను గుర్తించడంలో విఫలమై య్యాయి. కనీసం వీళ్ళు ఉద్యమకారులు అని గుర్తించిన పాపాన పోలేదు. కానీ ఉద్యమకారుల ఫోరం స్థాపించి మన సమస్యల పై మనమే పోరాడాలని నిర్ణయించి, నేడు రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లలో ఉద్యమ కారులకు ఒక కాలం కేటాయించే విధంగా పోరాడి సాధించిన ఘనత ఫోరం కే దక్కుతుంది. అంతే కాదు తెలంగాణ ఉద్యమం లో పనిచేసిన నిజమైన ఏ ఒక ఉద్యమకారునికి అన్యాయం జరిగినా సహించం. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా కేసులు ఉన్నా ప్రతి ఉద్యమకారులకు 250 చ.గ నివాస స్థలం, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డు, బస్ పాస్ సౌకర్యంతో పాటు నెలకు 25 వేలు గౌరవ భృతి ఇవ్వాలనే డిమాండ్లను నెరవేర్చుకునే వరకు ఉద్యమకారులం దరిని ఐక్యం చేసి ఫోరం అధ్యక్షులు సీమ శ్రీనివాస్ రావు నాయకత్వంలో పోరాడి మా న్యాయ బద్దమైన హక్కులు సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా పడిగెల రవింధర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల తోటి సీనియర్ ఉద్యమ నాయకులు చింతల గంగాధర్, తన్నీరు సత్యం రావు, నాచు పెల్లి రెడ్డి, సింగరావు, పడాల శ్రీనివాస్, నక్క గంగాధర్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

## నూలు డిపో మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి కులభండవులు

**సూర్య మేడిపల్లి**



వేములవాడ కేంద్రంగా యారన్ డిపోను 50లక్షల నిధులు కేటాయించి ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందుకు కృషి చేసిన మంత్రులు బట్టి విక్రమార్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,తుమ్మల నగేశ్వర రావు,ప్రభుత్వ విప్ స్థానిక వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారాలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రోజు కృతజ్ఞతలు తెలిపారు .మేడిపల్లి మండల కేంద్రము లోని పద్మశాలి భవనం,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదశులు చేపూరీ నాగరాజు,శ్రీపతి దామోదర్ లు మాట్లాడుతూ యరాన్ డిపోను వేములవాడ నియోజక వర్గం లో ఏర్పాటు చేయటం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బండారి రమేష్,మ్యకాల రాజేశం, రాజయ్య, శంకర్, గంగాధర్, భూమయ్య, మల్లేశం, నరేష్, క్రాంతి, ఉదయ్ క్రాంతి,మార్గం నర్సారెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఉరుమద్ల నర్సయ్య, దాసరి శంకర్,యూసఫ్,లాజర్,బలగం రాజేష్ లు పాల్గొన్నారు.

## అమ్మవారి దయ ఉండాలి,అందరిని రక్షించాలి.

### - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



దుర్గాదేవి అమ్మవారి దయ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణంలోని సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గాదేవి మంటపం వద్ద కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేలాదిమంది భక్తులు ముఖ్యంగా మహిళలు,యువత ప్రత్యేక పూజలు పాల్గొంటున్నారన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.సుమారు 8 వేలమంది మంది భక్తులకు, ప్రజలకు అన్నప్రసాధన ఏర్పాటు చేసిన సంఘమిత్ర శివాజీ యూత్ సభ్యులను,జిల్లాల సతీష్ సమత దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర శివాజీ యూత్ అధ్యక్షులు పటేల్ శివ,ప్రధాన కార్యదర్శి పడిగెల కిరణ్,కోశాధికారి పాలడుగు అనిల్,ఉపాధ్యక్షులు జిల్లాల సూర్యం,సంఘమిత్ర శివాజీ యూత్ సభ్యులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఎద్దండి దివాకర్,పాతూరి సురేష్,నాయకులు గోపి రాజారెడ్డి,బాపురపు నర్సయ్య,దాసరి గంగాధర్,బత్తిని భూమయ్య,తలారి రాజేష్, కడకుంట్ల నరేష్, రాజీవ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

## - రాష్ట్ర విద్యా కమిషనర్ అకునూరి మురళి కి 70 పేజీల డాక్యుమెంటరీని సమర్పించిన ఉపాధ్యాయులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రాథమిక పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యా బోధన లో ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాల కై రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలని జగిత్యాల జిల్లా పక్షాన రాష్ట్ర విద్యా కమిషనర్ ఆకునూరి మురళి ని కోరారు.. ఈ మేరకుస్టేట్ టీచర్స్ యూనియన్ఎస్ టి యు రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆకునూరి మురళి కి జగిత్యాల జిల్లా, గొల్లపెల్లి మండలా నికి చెందిన %వా+ు% ఉపాధ్యాయులు మడప శ్రీనివాస్ తయారు చేసిన 70 పేజీల డాక్యుమెంటరీని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరి కిరణ్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ, సందుపట్ల రమేష్ తో కలిసి మురళి కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కరు లేదా ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు పని చేయడం వల్ల పేద పిల్లలకు గుణాత్మకమైన విద్య అందించడంలో ప్రాథమిక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.. ఇది ఉపాధ్యాయుల సమస్యగా కాకుండా మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్టు ఒక విద్యార్థి జీవితంలో ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత గా గుర్తిస్తూ ప్రాథమిక దశలోనే సృజనాత్మకత , అవగాహన, అన్వయం, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందాలంటే ఉపాధ్యాయులకు స్వేచ్ఛ అలాగే సమస్యల తో సంబంధం లేకుండా బోధించే అనుకూల వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించాలని,బహుళ తరగతి బోధన సత్ఫలితాలను ఇవ్వదని ,ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసి పర్యవేక్షణ పెంచినపుడే సానుకూల ఫలితాలు రాబట్ట వచ్చునని డాక్యుమెంట లో పేర్కొన్నారు. ప్రాథమిక విద్య బలోపేతానికి మాతృభాషలోనే బోధన జరగాలని, జీవితానికి ఉపయోగపడే సిలబస్ రూపొందించాలని, ఒత్తిడి లేని బోధన విధానం , ప్రతి తరగతి కి ప్రతి తరగతిలో ఒక టీచర్ ఉండేలా చర్యలూ, పీరియడ్ కి పీరియడ్ కి మధ్యలో విరామం తప్పని సరి చేస్తూ, జీవిత విలువలు, చిత్రలేఖనం , పాటలు ఆటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన విద్య వంటి పంచ సూత్రాల ం పాటిస్తే తప్పక ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య క్షేత్రాలు గా విరజిల్లుతాయని వివరించారు.

## గోమాతకు మొదటి జన్మదిన వేడుకలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన బైరవేణి సత్యనారాయణ తాను పెంచుకుంటున్న గోమాత శివకు ఆదివారం మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతని అలంకరించి కేకు కోసి గోమాతకు తినిపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. గతంలో గోమాతకు నామకరణ మహోత్సవం కూడా ఘనంగా జరిపిన సత్యనారాయణ మొదటి జన్మదిన వేడుకలు జరపడం పట్ల గ్రామస్థులు సత్యనారాయణను అభినందించారు.

## రాజన్న ఆలయంలో ఈవో క్షేత్ర స్థాయి సందర్శన

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చి దర్శనం చేసుకున్న భక్తులతో ఆదివారం ఆలయ ఈవో వినోద్ రెడ్డి మాట్లాడారు. దర్శనం ఎలా జరిగింది, ఎక్కడి నుంచి వచ్చారని తెలుసుకున్నారు. ఈవో క్షేత్రస్థాయిలో క్యూలైన్లతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ.. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా ఆదివారం శేష వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ముందుగా శ్రీ సూక్త లక్ష్మీ హెూమం నవగ్రహ దోష నివారణకై నవధాన్యాలతో స్వామివారికి అభిషేకం సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవం సందర్భంగా మహిళలు స్వామివారికి మంగళహారులతో స్వాగతం పలికారు .అనంతరం ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ శరన్నవరాత్రోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా ముందుగా స్వామివారికి నవగ్రహ దోష నివారణకై నవధాన్యాలతో అభిషేకాలు శ్రీ సూక్త లక్ష్మీ హెూమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంల ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తీ మధుసూదనా చారి శ్రీపెరంబుదురి శ్రీనివాస్, సముద్రాల శ్రీరామాచార్యులు, అభిరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు ఎలిశెట్టి భూమారెడ్డి ,చౌటుకురి అంజయ్య ,ముత్యాల గంగాధర్ ,వెంకటేశ్వర్ రావు, ఇల్లేందుల వెంకట్రాములు, కోటగిరి మహేశ్ ,నవీన్ నల్ల గంగాధర్ , శ్రీనివాస్, కిరణ్, రమేష్ ,నారాయణ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

**సూర్య మల్యాల ..**

మల్యాల మండలంలోని పోతారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సహకార సంఘం కార్యాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు దారం అదిరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కార్యవర్గ సభ్యులు రైతులుతదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి అభిషేకాలు

**సూర్య మెట్పల్లి**



దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని వాసవి దేవాలయంలో ఆదివారం అమ్మవారికి తేనె, కనకాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు, ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఎలమీ రవి, దొంతుల లక్ష్మీనారా యణ, పంపట్టి అరుణ్, అమర్నాథ్, చాడ సురేష్, కోట కిరణ్ కుమార్, బండారి శివ, గుండ నరహరి, గంప శ్రీనివాస్,చిట్టిమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రత్నాకర్ రావు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని వెటర్నరీ కళాశాల వద్ద గల దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి ఆదివారం సాయంత్రం ఎమ్మెల్సీ, సియాసత్ దినపత్రిక ఎడిటర్ అమీర్ ఖాలీ ఖాన్, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్బిన్ హందన్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రత్నాకర్ రావు సేవలు మరువలేనివని. ఆయన బాటలో పార్టీ నాయకులు నడవాలని సూచించారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు, కృష్ణారావులు ఆయనకు పూల మొక్కను అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైనార్టీ సోదరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ హాస్పిటల్స్,నర్సింగ్ హెూమ్ అసోసియేషన్,మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జనరల్,కంటికి సంబంధించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ హాస్పిటల్స్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ , మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు వైద్య సిబ్బంది బీపీ, షుగర్,క్రియాటిన్ తదితర రక్త పరీక్షలతో పాటు కంటి పరీక్షలను నిర్వహించారు.వైద్యుల సూచన మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అశ్విని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జి సత్యనారా యణ స్వామి,వైద్యులు అభినయ గోవర్ధన్,రవి కిరణ్,రాపెల్లి రమేష్,కంటి వైద్యులు మురళీకృష్ణ,సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో సంతోష్ కుమార్,మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజ్ భాస్కర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కుమార్,ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీణ్ గౌడ్,కాయితి మహేందర్, జర్నలిస్టులు తడుక విశ్వనాధం,టీవీ నారాయణ, పాలమాకుల శేఖర్,మిట్టపల్లి కాశీనాథ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య,కత్తెర దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ పుత్ దుర్గాదేవి మండపంలో చైర్ పర్సన్ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో రాజ్ పుత్ యువజన సంఘం, శ్రీ దుర్గా సేవా సమితి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో ఆదివారం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా చైర్పర్సన్ కు మండప నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజుల రాజేందర్, రాజ్ పుత్ యువజన సంఘ సభ్యులు, శ్రీ దుర్గా సేవ సమితి స్వర్ణకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో శ్రీ నవశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు స్వీకరించారు. వారి వెంట మాజీ లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బాలము కుందం ,బోనగిరి నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య బీర్పూర్**



బీర్పుర్ మండలం తుంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2004-2005 విద్యా సంవత్సరం 10 వ తరగతి చదువుకున్న విద్యార్థులందరూ ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులందరూ ఒకచోట చేరి మధురజ్ఞాపకాలు పంచుకున్నారు. సరదాగా ఆడి పాడి విందు చేసుకున్నారు. పరస్పర యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## మండల విద్యాధికారికి ఆర్య వైశ్యుల సన్మానం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టిన ఆర్యవైశ్య కులానికి చెందిన సిరుప నాగ భూషణంను బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాత రమేష్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడి గా, ప్రదానోపాద్యాయునిగా పనిచేసి ఇటీవల మండల విద్యాధికారి గా నియమితులైన సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అక్కినపెల్లి రాజయ్య, శ్రీనివాస్, రాము, మల్లేశం, శేకర్, అశోక్, గంగన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్స్టాండ్లో బతుకమ్మ వేడుకలు

**సూర్య మెట్పల్లి:-**



తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ లో మెట్పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మతో ప్రయాణికులు, మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్, నాగన్న, సురేష్, రాఘవ, నగేష్, రాజేష్, పద్మ, శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కూష్మాండ అవతారంలో దర్శనమిచ్చిన కనక దుర్గ అమ్మవారు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం అమ్మవారు కూష్మాం డ అవతార శాకాంబరీ అలంకాంణలో భక్తులచే కర్పూర హారతులతో విశేష పూజలందుకొన్న కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నిత్య పూజ, నక్షత్ర హారతి అనంతరం అభిషేకం భవానీ మాతలు, దీక్ష పరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి శాఖాంబరి అవతారంలో భాగంగా వివిధ రకాల కూరగాయలతో అలంకరన లో అనంతరం సప్త హారతులతో కనక దుర్గా అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.